GOVERNMENT DEGREE COLLEGE

RAMPACHODAVARAM, ALLURI SEETHA RAMARAJU DISTRICT, A.P

(Affiliated to Adikavi Nannaya University) Accredited by NAAC with " B " Grade

**BIOLOGICAL DEPARTMENTS**

**CONDUCTED ONE DAY WORKSHOP ON**

**AZOLLA CULTIVATION**

**The Departments of Botany ,Zoology, and Forestry conducted a one Day workshop on Azolla cultivation on 7 December 2024 . Senior scientist Dr.VEERANJANEYULU from krushi vigyan Kendra Rampachodavaram attended the one day workshop as resource person. In the morning session Theoretical session of azolla cultivation was explained to the biological students .In the afternoon session the students were given hands on experience under the guidance of resource person .The students prepared a small unit for azolla cultivation. They choose a small portion in the scooter stand and placed a water proof lining and maintained 5-10 cm of water . Later they filled it with soil , cow dung and single super phosphate .Later azolla was evenly spread on the water surface . The Entire Experience was Enlightening for the students . The principal Dr. k. vasudha Along with the faculty K.Usharani Lecturer in Forestry,G. Sravani lecturer in Botany ,B.V.V. Satish Lecturer in zoology ,N. AshokLecturer in zoology**






**PREPARING READYMADE AZOLLA BED**



# డిగ్రీ కళాశాలలో 'అజొల్లా' సాగుపై వర్క్‌షాప్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** :రంపచోడవరం ప్రభుత్వడిగ్రీ కళాశాలలో అజొల్లా సాగుపై వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ ఆధ్వర్యంలో అజొల్లా సాగుపై వర్క్‌షాప్ ను కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ మత్స్య శాస్త్రవేత్త డా.కె వీరాంజనేయులు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అజొల్లా సాగు, ఉపయోగాలు,పశువులకు మేతగా ఎలావాడాలి,ఎలా పెంచాలో వివరించారు.అలాగే అజొల్లా యూనిట్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయాలజీ విద్యార్థులుచే నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వసుధ, వైస్ ప్రిన్సిపాల్ కె.జివెంకటేష్,జీవశాస్త్ర అధ్యాపకులు బివి.వి.సతీష్, కె.ఉషారాణి ,జి.శ్రావణి,ఎన్.అశోక్,జీవశాస్త్రవిద్యార్ధులు పాల్గొన్నారు.





CENTRAL RESEARCH INSTITUTE FOR DRYLAND AGRICULTURE
KRISHI VIGYNAN KENDRA, (RANGA REDDY Dist.)

# AZOLLA PRODUCTION

Dr.SUDHEER.DUSSA
SMS-Vety.SCIENCE

# పశువుల మేతగా
# అజోల



# అజొల్ల గురించి

•అజొల్ల నాచుమొక్కల్లా కనిపించే, నీటిపై తేలియాడే ఒక కలుపు
మొక్క

•సాధారణంగా అజొల్ల వరి పొలాల్లోనూ,లోతులేని
జలావాసాల్లోనూ పెరుగుతుంది

•అత్యంతవేగంగా వృద్ధి చెందుతుంది.



**అజొల్ల**

# పశుగ్రాసం/మేతగా అజొల్ల

•మాంసకృత్తులు, ఎమైనో అమ్లాలు, విటమిన్లు (ఎ విటమిన్,బి12 విటమిన్ మరియు బెటా-
కెరొటెన్) ఎదుగుదలకు దోహదకారకాలు, ధాతువులు అయిన కాల్షియం, ఫాస్పరస్,
పోటాషియం, ఫెర్రస్, కాపర్, మాంగనీస్ వంటి వాటితో సమృద్ధమైనది.

•మాంసకృత్తులు 25 - 35 శాతం, ఖనిజాలు 10 - 15శాతం, ఎమైనో అమ్లాలు, ఖనిజద్రవ్యాలు
మరియు బయో పాలిమర్స్ 7 - 10 శాతం కలిగిఉండి పాడిభారమాధారమైనది.

•అధికమాంసకృత్తులుండి, కాండభాగం తక్కువగా ఉండటంతో పశువులు త్వరగా జీర్ణం

# అజోల్ల తయారీ

- నేలను సమతలం చేసి, కలుపుమొక్కలను ఏరెయ్యాలి
- క్షితిజసమాంతరంగా ఇటుకలను దీర్ఘచతురస్రాకారంలో అమర్చాలి
- ఒక అతినీలలోహితాన్ని స్థిరీకరించిన పోలిథిన్ షీటును దీర్ఘచతురస్రాకారంలో అమర్చిన ఇటుకల చివరలు కూడా కప్పేట్టబడేలా వాటిమీద సమాంతరంగా పరవాలి.
- జల్లించిన 10-15 కిలో గ్రాముల మట్టిని ఈ షీటు పై చల్లాలి
- ఆవుపేడ 2 కిలోగ్రాములు, 30 గ్రాముల సల్ఫర్ ఫాస్ఫేట్ కలిపిన ముద్దను 10 లీటర్ల నీటితో కలిపి పోలిథిన్ షీటు మీద పోయాలి. నీటిమట్టం 10 సెంటి మీటర్లకు చేరేందుకు మరిన్ని నీళ్ళను పోయాలి.

•శుద్ధమైన కణసంవర్ధనం చేసిన అజొల్లవిత్తన ముడి సరుకును, కిందపరచుకుని ఉన్న అజొల్ల
పాదు పైనున్న మట్టిని, నీటిని సున్నితంగా కదిలించిన తర్వాత చల్లాలి. అజొల్ల మొక్కలు
నిటారుగా ఎదిగేందుకు అవి భూమిని చీల్చుకుని బయటకు వచ్చిన వెంటనే తాజానీటిని
చిలకరించాలి.

• ఒక వారంలోఅజొల్ల పాదుమొత్తం పరచుకుని ఒక చిక్కని చాపలా కనిపిస్తుంది.

• శీఘ్ర గతిన అజొల్ల హెచ్చుయ్యేందుకు, మరియు రోజువారీ దిగుబడి 500 గ్రాములగా
ఉండేందుకు గాను, సూపర్ సల్ఫేట్ 20 గ్రాములు, ఒక కిలోగ్రాము ఆవుపేడ కలిపిన
మిశ్రమాన్ని అయిదురోజుల కొకసారి కలుపుతుండాలి.

• అజొల్ల యొక్క ఖనిజ ద్రవ్యాలను పెంపొందించేందుకు వారానికోతడవ మెగ్నిషియం, ఇనుము,
రాగి, సల్ఫర్ వంటివి కలిపినసూక్ష్మపోషకమిశ్రమాన్ని కలపవచ్చు


- తెగుళ్ళు, కీటకాలతో కలుషితమయినప్పుడు పాదును మరలా సిద్ధంచేసి శుద్ధమైన
  కణసంవర్ధనం చేసిన అజొల్లను పాదుకొలపాలి.



**బాగా ఎదిగిన అజొల్ల**

# అజోల్ల ఉత్పత్తి గుంతలు






















## పంట
## కోత

శీఘ్రంగా ఎదుగుతుంది మరియు గుంత ప్రతి 10 - 15 రోజులకొకసారి నిండుతుంది. అక్కడి నుండి ప్రతిరోజూ 500 - 600 గ్రాముల అజొల్లను కోసుకొనవచ్చును.

- పదిహేనవ రోజునుంచి, ప్రతిరోజు ప్లాస్టిక్ జల్లెడతో గాని, అడుగున చిల్లులున్న తట్టతో
  కానీ ఈ పని చెయ్యవచ్చు.
- కోసిన అజొల్లనుంచి ఆవుమూత్రపు వాసనను పోగొట్టేందుకు శుభ్రమైన నీటితో కడగాలి
  ప్రత్యామ్నాయ ఉత్పాదకాలు
- తాజాబయోగ్యాస్ మడ్డినీ కూడావాడొచ్చు
- గుంతను నింపేందుకు స్నానపునీటిని మరియు పశువులపాక నుంచి వచ్చేవ్యర్థపు
  నీటినీ గుంతను నింపేందుకు ఉపయోగించవచ్చు

## ఎదుగుదలకు కావాల్సిన పర్యావరణ కారకాలు

- ఉష్ణోగ్రత 20°సి - 28°సి
- వెలుతురు 50% పూర్తి సూర్యకాంతి
- సాపేక్ష తేమ 65 - 80%
- నీరు (గుంతలో నిలవ) 5 - 12 సెంటీమీటర్లు
- పిహెచ్ 4 - 7.5
- అజొల్ల సాగులో గుర్తుంచుకోవాల్సిన సంగతులు
- వల లోపల శుభ్రం చెయ్యటంవల్ల చిన్నచిన్న పిలకలు బయటపడటానికి

  వీలుంటుంది. మరలా వాటిని నీటిగుంటలోకి జారవిడవవచ్చు.
- ఉష్ణోగ్రత 25° సి లోపు ఉండేలా జాగ్రత్త వహించాలి.
- వెలుతురు తీవ్రతను తగ్గించేందుకు అడ్డుగా నీడనిచ్చే వలలు వాడవచ్చు.